# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

శుక్రవారం
26.9.2025

సంపుటి : 22
సంచిక : 07

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం



### ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ,** :ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలో పేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్‌లోని నోయిడ సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం


➢ 2వ పేజీలో..

## గత వైకాపా పాలనలో అరాచకం

- తనపై17 కేసులు... అందిరిపైనా కేసులే
- నక్సల్స్ క్లైమోర్ మైన్స్ పేల్చిన బతికా
- అదంతా శ్రీవారి అనుగ్రహమని చెప్పాల్సిందే
- రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రాణాలు పోయినా ఫర్వాలేదు
- అసెంబ్లీలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం

**అమరావతి,(**ని ప్రభుత్వ హయాంలో అందరూబాధితులేనని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో తనపైఎప్పుడూ ఎవరూ కేసులు పెట్టలేదని, ఏ తప్పూ చేయనుకాబట్టే కేసులు పెట్టేందుకు భయపడతారని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తాను ఎప్పుడూత ప్పు చేయనని, న్యాయబద్ధంగా సరిగ్గా ఉంటానని చెప్పారు. ఎవరైనా తప్పులు చేస్తే మాత్రం వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామన్నారు. నావి కక్ష రాజకీయాలు కావని గురు పెట్టుకోవాలి. అలిపిరి వద్ద నా కారును మావోయిస్టులు పేల్చారు. నాతోపాటు కారులో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. 23 క్లైమోర్ మైన్స్ పేల్చినా కూడా నేను బయట పడ్డాను. తుపాకీతో సమస్యలు పరిష్కరిస్తామనడం సరికాదని పోరాడాను. తాను బతకడం శ్రీవారి అనుగ్రహమని అన్నారు. పేలుడు తరవాత స్ట్రెచర్‌పై ఉన్న తాను ఏంజరిగిందంటే నక్సల్స్ దాడి అని చెప్పారు. అందుకే వారు జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చాను. పోరాడితే నాపై దాడి చేసే పరిస్థితి. కానీ, నేను భయపడలేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం నా ప్రాణాలు పోయినా ఫర్వాలేదని కష్టపడ్డాను.

➢ 2వ పేజీలో..



## తప్పు చేయను... తప్పులు చేసేవారిని వదలను

ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు.

- రాజకీయ ముసుగులో నేరాలు సహించేది లేదు
- గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులే
- తనతో సహ అందరిపైనా రకరకాల కేసులతో వేధింపులు
- వైకాపా అరాచకానికి పరాకాష్టగా నాటి పాలన
- సింగపూర్ వారిని కూడా బెదిరించిన ఘనులు
- రాష్ట్రం నుంచి పరిశ్రమను తరలించిన గల్లా జయదేవ్
- రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు పెద్దపీట
- డ్రోన్లు, సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ
- ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు కావాలి
- అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చలో సిఎం చంద్రబాబు



**అమరావతి,** ఎలాంటి తప్పు చేయనని,తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందనిహెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తండేడకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసిఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలోశాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.(శాంతిభద్రతలు సామాజికమాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ– స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టా రంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకు పడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయట పెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

➢ 2వ పేజీలో..

## అసెంబ్లీలో బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు

### ఆ సైకో గాడిని అంటూ... మాజీ సిఎంపై నోటిదురుసు



**అమరావతి,** ప్రభుత్వహయాంలో జగన్‌ను సినీ ప్రముఖులు కలిసినఅంశంపై ఏపీ అంసెబ్లీలో మాటల యుద్ధంజరిగింది. కామినేని శ్రీనివాస్ బాలయ్యల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. లాఅండ్ ఆర్డర్‌పై మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడు తూ.. అపట్లో జగన్ ఇంటికి కొంత మంది సినీ ప్రముఖులు వచ్చారు. అప్పుడుజగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని.. సినీ ఆటోగ్రఫీ మంత్రిగా ఉన్న పేర్ని నాని కలిసి చెప్పారు. నేను ఇంత మందిని

## పక్కదారిపట్టిన సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ

- వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ వ్యాఖ్యలు
- క్షమాపణలు చెప్పాలని మంత్రుల డిమాండ్
- చర్చను నేటికి వాయిదా వేసిన ఛైర్మన్



**అమరావతి,** సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఏపీ శాసన మండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది. హామీలు అమలు చేయకుండానే సూపర్ హిట్ అంటూ కూటమి సర్కారు మోసగిస్తోందని వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ ఆరోపించగా మంత్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హామీల అమలును జీర్ణించుకోలేకే వైకాపా

2

## హైడ్రోజనే భవిష్యత్తు ఇంధనం

### కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరీ



**పాట్నా:** హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు.

## ఉద్యోగుల సమస్యలపై మండలిలో వాడీవేడీ చర్చ

- జీపీఎఫ్ సొమ్మును దారిమళ్లించిన గత వైకాపా ప్రభుత్వం
- బకాయిలు దశలవారిగా చెల్లిస్తున్నామన్న మంత్రి కేశవ్
- ఆర్థిక మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బొత్స వాకౌట్

**అమరావతి,** పునర్నిర్మాణం, బకాయిల చెల్లింపు అంశాలపై ఏపీ శాసనమండలిలోవాడీవేడిగా చర్చ సాగింది. వైకాపా ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మునూ వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఉద్యో గులసమస్యలపై మంత్రి పయ్యావుల

➢ 2వ పేజీలో..



## బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

- రప్పా..రప్పా అంటూ చేస్తున్న వ్యాఖ్యలు దుర్మార్గం
- సంఖ్యాబలం లేకుండా విపక్షహోదా ఎలా కోరుతారు
- ఎన్టీఆర్ హయాం నుంచి రాజకీయాల్లో ఉన్నాం
- ఇలాంటి దుస్థితి గతంలో ఎప్పుడూ చూడలేదు
- అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవేదన

**అమరావతి,** వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవ హరిస్తూ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న 'రప్పా రప్పా' డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు.

➢ 2వ పేజీలో..



## మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన



**హైదరాబాద్,** ):తెలంగాణలోరాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబం ధంగా ఉపరి తల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్త రించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే

➢ 2వ పేజీలో..

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

**న్యూఢిల్లీ,** దం):దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు

➢ 2వ పేజీలో..



### దేశ రక్షణ రంగాన్ని మరింత
# బలోపేతం చేస్తాం

విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారత దేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయీకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

## హైడ్రోజనే భవిష్యత్తు ఇంధనం

దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సా హక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హైలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి 4, 2023న రూ.19,744 కోట్ల వ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది.

## అసెంబ్లీలో బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు

తీసుకొస్తే ఆయన ఎందుకు రావడం లేదని చిరంజీవి చాలా గట్టిగా అడిగిన తరువాత జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారని కామినేని చెప్పారు. అంటే చిరంజీవి హాల్‌లో కూర్చుని గట్టిగా మాట్లాడిన తరువాత జగన్‌పై నుంచి కిందకు వచ్చి.. వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇచ్చి వాళ్లతో మాట్లాడి.. వెనక్కి పంపించారని ఆయన ప్రస్తావించారు. ఇంతలో కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలను బాలకృష్ణ ఖండించారు. ఆయన అన్ని అసత్యాలు చెబుతున్నారని బాలకృష్ణ అన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడటం వల్లే జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారన్నది పచ్చి అబద్ధమన్నారు. సైకోని ఇండస్ట్రీ నుంచి కొందరు కలవడానికి వెళ్లినప్పుడు చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ వచ్చారు అనడం అబద్ధం. గట్టిగా ఎవ్వరూ అడగలేదు. సినిమా ఇండస్ట్రీ మినిస్టర్‌ను కలవమన్నారు. చిరంజీవి గట్టిగా అడగడం వల్లే జగన్ వచ్చాడట.. అలా ఎవ్వరూ అడగలేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే కామినేని చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు. కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమే అని చెప్పిన బాలకృష్ణ.. కూటమి ప్రభుత్వంలోనూ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తయారు చేసిన లిస్ట్ లో తనది 9వ పేరుగా ముద్రించారన్నారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందు వరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టుల కోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయం లో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్‌గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్అండ్‌టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్‌గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు.

బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయ స్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తు న్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమల వుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవం తంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# తప్పు చేయను.. తప్పులు చేసేవారిని వదలను

పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చార న్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?' అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇకపోతే మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టింగ్‌లు పెట్టి అవమానిస్తారా? ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8-10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు- చేసి మహిళల రక్షణ పట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్‌లోనూ ఫోటోలు పెట్టి ఎక్స్ పోజ్ చేస్తాం' అని వార్నింగ్ ఇచ్చారు. సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు సీఎం.

కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి వెళ్లి పోయారన్నారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారని.. తన భర్త జగన్ కారు కింద చనిపోలేదని, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని చెప్పించారన్నారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలు ట్రాక్టర్లతో తొక్కించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టంగా చెబు తున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలని.. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలని ఆకాంక్షించారు. గత పాల కులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారని.. దీనిపై అప్పటి గవర్న ర్‌కు, కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.


# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హోదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హోదాను స్వయంగా వదులుకు న్నారని గుర్తు చేశారు. జగన్ మాత్రం సంఖ్యాబలం లేకున్నా ప్రతిపక్ష హోదా అడగటమేంటని ప్రశ్నించారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతు చూస్తాం, పీకలు కోస్తాం... రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.... ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరాగాంధీ వంటి మహనాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకు రారు, ఎమ్మెల్యేలను రానివ్వరు. క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంతమంది సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్ లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకు వెళ్లారు. ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను. అయినా మాట్లాడాలని అనిపించింది. పిల్లల భవి ష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమ ర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్ట పగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు.

# యధాతథంగా ఇసుక వ్యాపారం
### దాడులకు చలించని అక్రమార్కులు

**ఆదిలాబాద్:** ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారు లకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్ట ర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచు కుంటున్నారు. ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల, బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జందాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కొ ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమా నా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకో కుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదితీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు.. ప్రస్తుతం గంగలో నుంచి కూలీల ద్వారా ఇసుకను తీసుకువచ్చి గంగ నది తీరంలో మైదాన ప్రాంతంలో డంపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవా ల్సిన అధికారులు ఆ వైపుగా చూడకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు.

### శ్రీశైలం, సాగర్‌లకు
# పెరుగుతున్న పర్యాటకులు
### పూర్తిస్థాయికి రెండు జలాశయాలు - ఆయకట్టు రైతుల్లో ఆనందం



**నాగార్జునసాగర్:** నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుం డగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడం తో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నా రు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగు వన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకు లతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

## గత వైకాపా పాలనలో అరాచకం

రాయలసీమ రత్నాల సీమగా మారుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పార్టీలు ఉండాలి. కూటమి ప్రభుత్వం పద్ధతి ప్రకారం పని చేస్తోంది. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెడతాం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం. 2027 నాటికి ప్రపంచంలో భారత్ నెంబర్ వన్‌గా ఉంటుంది. భారత్‌లో నంబర్ వన్ రాష్ట్రం గా ఏపీ ఉండాలన్నదే తన లక్ష్యం అన్నారు. ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండాలనేది ప్రభుత్వ సంకల్పం. రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయడం తెదేపా విధానం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందామని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై 17 కేసులు పెట్టారు. నాపై ఎందుకు కేసులు పెట్టారని అడిగితే సమాధానం ఉండదు. కేసు వివరాలు వాట్స ప్‌లో పంపిస్తామనడం అరాచకాలకు పరాకాష్ట. లోకేశ్, కొల్లు రవీంద్ర, బీసీ జనా ర్దన్‌రెడ్డి, ధూళిపాళ్లపై కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 66 కేసులు పెట్టారు. తెదేపా కార్యకర్తలపై 2500కుపైగా కేసులు పెట్టారు. పులివర్తి నానిపై 31, చింతమ నేని ప్రభాకర్‌పై 40కి పైగా కేసులు పెట్టారు. ఎవరితోనూ పరుషంగా మాట్లాడని నిమ్మల రామానాయుడుపై 20 కేసులు, దేవినేని ఉమపై 27, ఆంజనేయులుపై 16, అయ్యన్నపై 14, బీటెక్ రవిపై 14, కూన రవికుమార్‌పై 15, కాల్వ శ్రీనివాసులపై 14 కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును జైలులో చిత్రహింసలకు గురి చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిని 45 సార్లు అరెస్టు చేశారు. రాజధాని మహిళా రైతుల ఇళ్ల బాత్రూమ్‌లపై డ్రోన్‌లు ఎగురవేశారు. న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. రాష్ట్రం నుంచి అనేకమంది పారిశ్రామికవేత్తలు పారిపోయారు. సింగపూర్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేశారు. భయపెట్టారు. అయినప్పటికీ.. రాజధాని మాస్టర్‌ప్లాన్ ఉచితంగా ఇవ్వడానికి సింగపూర్ ప్రతినిధులు అంగీకరించారు.

# మళ్లీ వర్షాలు

అవకాశం ఉందని తెలిపింది. తూర్పుమధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమమధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరి సిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువన గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచన ఉన్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

### ఉద్యోగుల సమస్యలపై
# మండలిలో వాడీవేడీ చర్చ

కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను, ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మర్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు. ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.


### పక్కదారిపట్టిన సూపర్
# సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ

నేతలు కడుపుమంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసిన చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అంటూ సంబోధించిన వైకాపా ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా సభ్యుడు సీఎంను కుప్పం ఎమ్మెల్యే అని మాట్లాడారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రికార్డులను పరిశీలించి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎంను అగౌరవపరిచినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం సభా నాయకుడు.. ఆ విషయాన్ని వైకాపా సభ్యుడు ఎలా మర్చిపోతారని మంత్రి నాదెండ్ల మనోహర్ నిలదీశారు. సభలో పరిణామాలు సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నాయని మండలి ఛైర్మన్ మోషేనురాజు అన్నారు. జరిగిన పరిణామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. సభ్యుడు రమేశ్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. పెద్దల సభలో సభ్యులు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌పై లఘు చర్చను శుక్రవారానికి వాయిదా వేశారు. వ్యవసాయంతో పాటు- సూపర్ సిక్స్ అంశాలు చర్చించాలని నిర్ణయించారు.

# కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

## ● అంగన్‌వాడీ పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు : హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్25:** అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు. మహాలక్ష్మి పేరిట మీరు అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారు. మీ మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరెస్టులు చేసిన అంగన్ వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలంటేనే కాంగ్రెస్‌కు జంకు : రఘునందన్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్25:** స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ జంకుతుందని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడుతామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో కొందరు ఆగడం లేదని మండిపడ్డారు ఎంపీ రఘునందన్ రావు. బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గురువారం సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురిశాయని.. ఒక దశలో వానలు ఆగాలని అన్నదాతలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు. నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడించారు. దసరా సెలవులను ఉపాధ్యాయులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయాలని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పెద్ద పండగ బతుకమ్మ, టీచర్లలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేసే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆలోచనను మరోసారి పునరాలోచన చేయాలని రఘునందన్ రావు సూచించారు.



# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్



**హైదరాబాద్, సెప్టెంబర్25** సరోగసి పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించింది. హైదరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు ఫైల్ చేసింది. సంతానం లేని దంపతుల నుంచి సరోగసి పేరుతో డాక్టర్ నమత్ర భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు ఆధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమత్ర.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

# స్వదేశీ వస్త్రాలనే వాడండి : ఎంపీ లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబర్25:** దేశం అన్ని రంగాల్లో మరింతగా రాణించాలంటే స్వదేశీ వస్త్రాలనే ఉపయోగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. దిన్ దయాళ్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా లక్ష్మణ్ నివాళులర్పించారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలు తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పుకొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకూడదని స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపు ఇచ్చారన్నారు. అక్టోబర్ 2న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశాన్ని అభివృద్ధిలో 4వ స్థానానికి మోదీ తీసుకువచ్చారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ తగ్గించారని.. గొప్ప సంస్కరణ తీసుకువచ్చారని కొనియాడారు. అమెరికా లాంటి దేశాలు టారిఫ్ పేరిట ఇబ్బందులు పెడుతున్నా.. దేశంలో అనేక స్టార్టప్ సంస్థలు తీసుకువస్తున్నారని అన్నారు. సేవ పక్వడలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2047 వరకు దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వదేశీ వస్త్రాలు ఉపయోగించాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# నాలుగవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు

## భారీగా భక్తుల రాకతో స్వయంగా పర్యవేక్షించన కలెక్టర్

**విజయవాడ, సెప్టెంబర్25:** ఇంద్రకీలాద్రిపై వరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు- భక్తులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు- మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు- ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

# కొంపెల్లి వెంకట్‌గౌడ్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం



**హైదరాబాద్, సెప్టెంబర్25:** తెలంగాణ సామాజిక చారిత్రక సాహితీవేత్త, ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మరణం సాహితి లోకానికి ఎంతో తీరని లోటని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుఫున ఆయన సంతాపం ప్రకటించారు. ప్రొఫెసర్ జయశంకర్ గారితో సంభాషణ, వొడువని ముచ్చట, పుస్తకం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన రాజకీయ భావజాలాన్ని వ్యాప్తిచేసిన ఉద్యమ రచయిత కొంపెల్లి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను రికార్డుచేసి వెలుగులోకి తెచ్చి, బీసీల రాజకీయ చైతన్యం కోసం పాటుపడిన ఘనత కొంపెల్లిదేనని.. వారితో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణవాదిగా, బహుజన వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ పలు రచనలు చేసిన వెంకట్ గౌడ్ అకాల మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

## ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబర్25:** ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఘోష్ కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దు.. స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు. ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం-1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వంనిర్ణయంతీసుకుందని,రాష్ట్రప్రభుత్వఅధికారిగాఆనిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హెూదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అ న్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేరొనడం చెల్లదని తెలిపారు.కమిషన్ నివేదిక ఆధారంగాచర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు



**హైదరాబాద్, సెప్టెంబర్25** మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

## కాత్యాయినీగా దర్శనమిచ్చిన అమ్మవారు

**విజయవాడ, సెప్టెంబర్25:** దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది.మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది.శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు..అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని,ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ అలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.

# సంపాదకీయం

## అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయులు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# యధాతథంగా ఇసుక వ్యాపారం

## దాడులకు చలించని అక్రమార్కులు

**ఆదిలాబాద్, సెప్టెంబర్25:** ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారులకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచుకుంటున్నారు. ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటు న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల, బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జంధాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కొ ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమానా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకోకుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదీతీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు.. ప్రస్తుతం గంగలో నుంచి కూలీల ద్వారా ఇసుకను తీసుకువచ్చి గంగనది తీరంలో మైదాన ప్రాంతంలో డంపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆ వైపుగా చూడక పోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై నప్పటికీ పెన్‌గంగాను తోడేయం మానడం లేదు.

## ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

### సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు

**కర్నూలు, సెప్టెంబర్25:** రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్మడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.



## శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు


### - పూర్తిస్థాయికి రెండు జలాశయాలు- ఆయకట్టు రైతుల్లో ఆనందం



**నాగార్జునసాగర్, సెప్టెంబర్25:** నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

## సత్యమెప్పుడూ కఠినమే!

**తిరుమల, సెప్టెంబర్25:** సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది.వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా- చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేదు.



## “స్వచ్ఛ భారత్”లో సింగరేణి అధికారులు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 25:** సింగరేణి రామగుండం రెండవ ఏరియా అధికారులు గురువారం ఏరియా జీఎం కార్యాలయం సమీపంలో, “స్వచ్ఛ భారత్” కార్యక్రమం చేపట్టారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఉదయం ఏరియా అధికారులు ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట అనే నినాదంతో కార్యాలయం సమీపంలోని కూడలిలో ఏపుగా పెరిగినపిచ్చి మొక్కలను, చెత్తచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాముడు, ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్ బాబు, ఏరియా సేఫ్టి అధికారి ఎస్. సంతోష్ కుమార్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, అధికారులు వంశీధర్, ప్రతాపరాజు, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్, ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## వంతెనకు మార్గ మార్పుకై ప్రజాభిప్రాయ సేకరణ



**గన్నేరువరం, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో నూతనంగా మంజూరైన మానేరు వంతెనకు మార్గ మార్పుకై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా హన్మాజీపల్లి, మాదాపూర్ గ్రామాల్లో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ గురువారం సంతకాలను సేకరించారు.సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..... చొక్కారావుపల్లె నుండి వంతెనతో ఉపయోగంలేదని, యాస్వాడ లేదా మైలారం నుండైతే మూడు మండలాల ప్రజలకు వంతెన ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. గత 40ఏండ్లుగా గన్నేరువరం మండల ప్రజలు విద్య, వైద్య సౌకర్యాలకు ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తూ గన్నేరువరం,బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలు అభివృద్ధి బాటలో నడవాలంటే యాస్వాడ లేదా మైలారం నుండి వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని సంపతి ఉదయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు వంతెన మార్గ మార్పుకై తమ అభిప్రాయాన్ని సంతకాల రూపంలో తెలియజేశారు.

## వీణవంక మండల మున్నూరు కాపు అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్..



**వీణవంక సెప్టెంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో మున్నూరు కాపు యూత్ మండల స్థాయి లో జరిగిన సమావేశంలో మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ ని నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. తన నియామకం పట్ల ప్రశాంత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ను వీణవంక లో మరింత బలోపేతం చేస్తానని, తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ.1 లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 25:** సింగరేణి రామగుండం మూడవ ఏరియా కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో గురువారం శ్రీ దుర్గాదేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహా ప్రసాద వితరణ జరిగింది. శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా, ఉదయం ప్లాంటు ఆవరణలో మైసమ్మ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో, ఏరియా జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు జీఎం కోలిపాక నాగేశ్వర్ రావు, ఇతర అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో పాల్గొని, ఆలయంలో కొలువైన శ్రీ దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్త జనులకు అమ్మవారి మహా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ కె. యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి జె. రాజశేఖర్, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, మేనేజర్ రావుల పాపయ్య, ఇతర అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరెళ్తున్నారా..
# అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

◆ **బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి**



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రానున్న దసరా, బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.‘దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

**పండుగలకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..** సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిది. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. రద్దీగా ఉన్న బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు, తమ విలువైన వస్తువులను తమ వద్ద జాగ్రత్త పరుచుకోవాలి, బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం..





**జమ్మికుంట సెప్టెంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. దేశిని కోటి సుంకరి రమేష్ . ఎర్రం సతీష్ రెడ్డి. పరశురాం. సాయిని రవి. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు జమ్మికుంట పట్టణంలో ఎన్ని నిధులు అవసరము ఎక్కడెక్కడ నిధులు అవసరం కొటేషన్స్ స్వీకరించి మా ప్రాంత నాయకులను మాజీ కౌన్సిలర్లను అడిగి తెలుసుకుని, కరీంనగర్ జిల్లా మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహకారం తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి జమ్మికుంట పట్టణానికి 15 కోట్లు నిధులు, హుజురాబాద్ పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి, ఎలగందుల సరూప శ్రీహరి, దేశిని రాధా సదానందం, శ్రీపతి నరేష్, రవి కంటి రాజు, పిట్టల శ్వేత రమేష్, కుదాడి తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్, పంజాల అజయ్, చిన్నింటి నాగేందర్. దొడ్డి సదానందం, మైస రమేష్, పాతకాల రమేష్, సతీషు ప్రవీణ్, లింగారావ్, నరసయ్య, సునీల్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి “ఫ్యామిలీ డే” వేడుకల నిర్వహణపై సమావేశం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 25:** స్థానిక సీఈఆర్ క్లబ్ లో గురువారం సింగరేణి ఏరియా సేవా సమితి సభ్యుల సన్నాహక సమావేశం జరిగింది. ఉదయం జరిగిన సమావేశంలో సేవా సమితి అధ్యక్షురాలు, ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య సతీమణి వనజా వెంకటయ్య పాల్గొని, బతుకమ్మ పర్వదినం సందర్భంగా ఈ నెల 27 వ తేదీ శనివారం రోజున నిర్వహించే “ఫ్యామిలీ డే వేడుకలు”ను పురస్కరించుకుని, సభ్యులకు నిర్వహణ సన్నాహాలపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఫ్యామిలీ డే వేడుకలకు కార్మిక, కార్మికేతర కుటుంబాల మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, బతుకమ్మ ఆట పాటలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా రంగు, రంగుల పూలతో సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చాలని, ఆమె సభ్యులకు సూచించారు. ఏరియా లోని వివిధ కాలనీల్లో నివాసముంటున్న సింగరేణి ఉద్యోగులందరూ, ఈ వేడుకల్లో కుటుంబ సామెతంగా పాల్గొనేలా ప్రోత్సాహించాలని కోరారు. ఇంక ఈ సమావేశంలో సీనియర్ పర్సనల్ అధికారి ఎస్. సాధన్, వివిధ కోర్సుల ఫ్యాకల్టీలు, పాల్గొన్నారు.ဝ

## అక్టోబర్ 2న విజయదశమి..

### - వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ



**జమ్మికుంట సెప్టెంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో అత్యంత వైభవపేతంగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను తేదీలను తెలిపారు. ప్రముఖ వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 29 సోమవారం నాడు సద్దుల బతుకమ్మ, 2 అక్టోబర్ గురువారం నిర్వహించు కోవచ్చునని అన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి





**ధర్మపురి, సెప్టెంబర్ 25, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. గురువారం మండలంలోని రాయపట్నం గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించబోయే అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో 5 లక్షల వ్యయంతో చేపట్టిన అంబేద్కర్ సంఘ భవన మిగులు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో 1.5 లక్షల వ్యయంతో ఎలక్ట్రిక్ లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ధర్మపురి మండలం దొనూర్ గ్రామంలో 16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. అదే గ్రామంలో 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్లాట్ ఫామ్ పై కృత్రిమ జలపాతం

◆ అగో గిదేంది... రైల్వే ప్లాట్ ఫారం మీద ఎక్కడనన్నా జలపాతం ఉంటదా? ఇదంత ఉత్తముచ్చటే అని మీరు అనుకుంటరని మాకు తెలుసు. కానీ మేము చెప్పేది నిజమేనుల్లా...







### చిన్నపిల్లలు సరదాగా ఆడుకునే జలపాతం ఇదే

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** వానకాల మచ్చిందంటే సాలు జలపాతాల దగ్గరికెళ్లి ఆనందం ఆహ్లాదంతో పాటు, పానాల మీదికి తెచ్చుకుంటాంద్రు కొందరు ప్రకృతి ప్రేమికులు. గట్ల ఎట్టి పరిస్థితిలో కూడ జరగకూడదని దక్షిణ మధ్య రైల్వే వాళ్ళు ప్లాట్ ఫారం మీదనే జరపాతాన్ని తయారు చేపించింద్రు. అందరికి సౌలత్ గుంటదని. ఇంతకూ ఈ జలపాతం ఎక్కడ అనేకదా మీ డౌటు?గా ముచ్చట చెప్పుటానికేగదా మేమున్నది. తొందర పడకుంద్రి. సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్ నగర్ కు పోయే దారిలో కాజీపేట దాటిన తర్వాత పొత్కాపల్లి అనే రైల్వే స్టేషన్ లో ఈ అద్భుత కృత్రిమ జలపాతాన్ని మీరు చూడవచ్చు. మస్తుగ ఎంజాయ్ చెయ్యచ్చు. ఇంతకు చెప్పుడు మరచిపోయినం... ఈ జలపాతాన్ని చూడాలంటేఖర్చు గూడ ఎక్కువేం గాదు. సికింద్రాబాద్ నుండి కేవలం 70 రూపాయలతో ఇక్కడికి చేరుకోవచ్చు. శాన ఖర్చు తప్పినట్టే కదా... అగ్గువ కౌలు -బక్క రాగడి అన్నట్టు.ఎక్కడికెక్కడికో పోయి... వేలకు వేలు పైసలు ఖర్చు చేసుకొని... పొందే ఆనందమేమోగాని పానాల మీదికి తెచ్చుకొనుడు ఎందుకు? అని ఇకమతు చేశినట్టే ఉన్నది గదా ఈ రైల్వే అధికారుల పని అంటాంద్రు గిదీన్ని చూసినోళ్లు. ఇగ మరి లేటు చెయ్యకుంద్రి. అచ్చే నాలుగు రోజులు వానలు దంచి కొడుతయట. జలపాతం ల నీళ్ల సుతం స్పీడు పెరిగే అవకాశం ఉంటది. ఎందుకైనా మంచిది పిల్లలను జాగ్రత్తగ మల్ల చెప్తానం పిల్లలను జాగ్రత్తగ చూసుకోంద్రి. నవ్వులు పొయ్యి... నువ్వుల ఆటలు చేసుకోకుంద్రి.

# ఘనంగా దీన్ దయాల్ పండిత్ జయంతి వేడుకలు



ధర్మపురి, సెప్టెంబర్ 25, (ది క్రైమ్ న్యూస్): బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం పండిథ్ దీన్ దయాల్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు దామేర రామ సుధాకర్ రావు పాల్గొని పడిత్ గారి చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1953 నుండి 1968 వరకు భారతీయ జనసంఘ్ నాయకుడు. ఒక గొప్ప తత్వవేత్త, అత్యుత్తమ నిర్వాహకుడు మరియు వ్యక్తిగత సమగ్రత యొక్క అత్యున్నత ప్రమాణాలను కొనసాగించిన నాయకుడు, ఆయన బిజెపి ప్రారంభం నుండి దాని సైద్ధాంతిక మార్గదర్శకత్వం మరియు నైతిక ప్రేరణకు మూలంగా ఉన్నారని పేర్కొన్నారు. కమ్యూనిజం మరియు పెట్టుబడిదారీ విధానం రెండింటినీ విమర్శించే ఆయన గ్రంథం సమగ్ర మానవతావాదం, సృష్టి నియమాలు మరియు మానవ జాతి యొక్క సార్వత్రిక అవసరాలకు అనుగుణంగా రాజకీయ చర్య మరియు రాజ్యనిర్వాహకతకు సమగ్ర ప్రత్యామ్నాయ దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. విభిన్న రూపాల్లో ఏకతా అభివ్యక్తి భారతీయ సంస్కృతిని కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు, పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, బిజెపి జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం, కో కన్వీనర్ బందారి లక్ష్మణ్, కందల మూర్తి, మంచే రాజేష్, తీర్మాందాస్ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఒడ్డేటి అంజన్న, పట్టణ ఉపాధ్యక్షులు బాకి అనిల్, బాకి రాజేష్ కార్యదర్శి ఠాగూర్ రాకేష్, కాశెట్టి హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖిరి మజిలికి ముక్తిఆశ్రమ్...

◆ పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ◆ కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీ ఆశ్రమ్‌లోనే ◆ గౌరవెల్లి రాజు పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళి



**రామగిరి, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):-** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మల్హార్ మండలం మల్లారం గ్రామానికి చెందిన గౌరవెల్లి రాజు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో గౌరవెల్లి రాజు మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. గురువారం రాజు పార్థీవ దేహాన్ని కి నివాళు లు అర్పించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ఈత చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

**రామగిరి, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శంకర్ గౌడ్ గురువారం ఉదయం ఈత చెట్టు ఎక్కుతుండగా నిచ్చెన అదుపు తప్పి క్రింద పడడంతో గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు, గౌడ కులస్తులు హాస్పిటల్ కు తరలించారు. నడుము తుంటి కి గాయం అవ్వటంతో ప్రస్తుతం కరీంనగర్లోని సన్ షైన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ తెలిపారు.



## అక్రమవసూళ్ళకు పాల్పడుతున్న నర్సింగ్ ప్రిన్సిపాల్

**- అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన ఏబివిపి నాయకులు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ల్యాబ్ ఫీజు, యూనిఫాం ఫీజు, పుస్తకాల ఫీజు పేరుతో విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గోదావరిఖని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి నేతలు గురువారం జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి నిధులు రావడంలేదని అందుకే విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు వేస్తామని, లేదంటే ఫెయిల్ చేసి జీవితం నాశనం చేస్తామని విద్యార్థులను బెదిరించడం పట్ల రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రిన్సిపాలుపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాజశేఖర్ హెచ్చరించారు. అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వారిలో స్టూడెంట్ ఫర్ డెవలప్మెంటు రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, తదితరులు ఉన్నారు.

## లంబాడీల సంస్కృతికి ప్రతీక బోగ్ బండారో...

**- తరాలు మారుతున్నా కట్టుబాట్లు మారలే**

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**రామగిరి, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):-** పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడుతున్నా ఇంకా లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటున్నారని, బోగ్ బండారో లంబాడీల సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో గురువారం లంబాడీలు అత్యంత వైభవంగా నిర్వహించిన బోగ్ బండారో వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు లంబాడీ తండా పెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడీలు కట్టుబాట్లు ఎంతో గొప్పవని నేటికి వాటిని పాటిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ బాలాజీ శ్రీశ్రీ హేమాసాత్ మహారాజ్ జగదాంబ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తొమ్మిది కట్టెల పొయ్యలపై వండిన రకరకాల వంటలను నైవేద్యంగా సమర్పించారు.

## నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక

**- నూతన అధ్యక్షునిగా నగునూరు శ్రీనివాస్**



**రామగిరి, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక జరిగింది. గురువారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం సభ్యులు సమావేశం అయ్యారు. నూతన అధ్యక్షునిగా నగునూరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముక్కెర సత్తయ్య, కోశాధికారిగా కెక్కర్ల మోహన్, కార్యదర్శిగా ముక్కెర కొమురయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ముక్కెర శంకర్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సతీష్ ముక్కెర సతీష్, పబ్బా మొగిలి, దాసరి రవి ఎన్నికైనారు. గౌడ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కెక్కర్ల రాములు, ముక్కెర ఓదెలు, జంగేటి కుమార్, కెక్కర్ల రమేష్, కెక్కర్ల చిన్న సమ్మయ్య, మోతుక్కూరి శ్రీనివాస్, జంగేటి సత్తయ్య, ముక్కెర కిష్టస్వామి, కెక్కర్ల సారయ్య, ముక్కెర చిన్న, తాండ్ర లక్ష్మీ రాజాం, వడ్లకొండ తిరుపతి, ముక్కెర హరీష్ పాల్గొన్నారు.

## న్యూ మారేడుపాకలో అమ్మవారికి ప్రత్యేక పూజలు





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 25:** రామగుండం కార్పొరేషన్ పరిధి న్యూ మారేడుపాక డివిజన్ లోని శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో కొలువైన శ్రీ దుర్గామాత అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు, మహా ప్రసాదం వితరణ జరిగింది. శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా, ఉదయం జరిగిన ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్త జనులు పాల్గొన్నారు.

## హాస్యనటుడు వేణుమాధవ్‌కు ఘన నివాళి..

**జమ్మికుంట సెప్టెంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** సినీ హాస్య నటుడు తెలంగాణ ముద్దు బిడ్డ జమ్మికుంట మండలం శాయంపేట గ్రామ వాస్తవ్యులు కూన్నత్ వేణు మాధవ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అయిన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కందాల తిరుపతి , అర్తి దారులు గౌడ శ్రీనివాస్, కొడారి రవీందర్ పాల్గొన్నారు.



## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్ర్కీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్ర్కీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్ర్కీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి



పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# లక.. లక.. లక.. లక.. లక.



మడక గ్రామంలో ఉన్న గ్రామీణ పశు వైద్యశాల

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పైన చిత్రంలో కనిపిస్తున్న భవంతి పాతాళ భైరవి సినిమా లోనిదో.. లేక మరేదైనా హారర్ చిత్రం లోనిదో కావచ్చు అని మీరనుకుంటే బర్రె పెండలో చెయ్యి పెట్టినట్టే. మీరు ఎలా అనుకున్నా.. బర్రె పెండలో చేయి వేస్తే మాత్రం మీరు కాస్త దగ్గరగా ఊహించినట్టే లెక్క. అవునండి ఇది సాక్షాత్తు ప్రభుత్వ పశువుల దావఖాన.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలో ఉన్న ప్రభుత్వ పశు వైద్యశాల ఇది. స్వాతంత్రానికి పూర్వం నిర్మించారో లేదో తెలియదు గాని ఇప్పటి కాలంలో ఒక ప్రభుత్వ కార్యాలయం ఈ మాదిరిగా ఉండకూడదు అన్నది మాత్రం నిజం. ఈ భవంతిలో దయ్యాలు, భూతాలు ఉన్నాయో లేదో మనకు అనవసరం కానీ పాములు మాత్రం యదేచ్ఛగా తిరుగుతుంటాయి. పాములు అంటే నీరుకట్టెలో.. వాన కోయిల లో అని అనుకుంటే మాత్రం మీరు మరోసారి పెండ లో చేయ్యేసినట్టే కాదుకాదు రెండు చేతులతో పిసికినట్టు కూడా. కేవలం కోడె నాగు పాములు, జెర్రిగొడ్డులు, నల్లత్రాచులు, కట్లపాములు లాంటివి మాత్రమే తిరుగుతుంటాయి. అప్పుడప్పుడు వీటితో స్నేహం చేయడానికి, టైమ్ పాస్ కాకపోవడం తో అలా పలకరించి పోవడానికి తేల్లు కూడా వచ్చి పోతూ ఉంటాయి అదివేరే విషయం. ఇవి మాత్రమే చాలవన్నట్టు భవంతి పైకి కోతులు ఎక్కాయి అంటే చాలు గూన పెంకులు రాలి తలకాయ పగలడం ఖాయం. ఇక ఎలుకలు అటు ఇటు తిరిగితే మట్టి పెళ్ళలు మీద పడి బొడుసులు రావడం అనేదికూడా సర్వ సాధారణం... లెక్కలోకి తీసుకోవలసిన అవసరం లేని చాలా చిన్న విషయం.

ఇంతకీ ఇంత భయానక పరిస్థితిలో ఇక్కడ డ్యూటీ చేస్తున్నది ఎవరో తెలుసా? సాక్షాత్తు ఒక మహిళ అంటే మీరు నమ్ముతారా? దిన దిన గండం నూరేండ్ల ఆయుష్షు అన్నట్టు ఎక్కడ ఏ వాసం(కట్టె ) దడేల్ మని పిడుగుమీద పడ్డట్టు నెత్తిమీద పడుతుందో తెలియక, ఏ పాము మెడలో హారంగా మారుతుందో అర్థం కాక, ఏ తేలు వచ్చి కాళ్లకు గజ్జె లుగా మారుతుందో ఊహించలేక..క్షణం ఒక యుగంలా, దినం ఒక గండంలా ప్రాణాలు అరచేత పట్టుకుని విధినిర్వహిస్తున్నది ఒక మహిళా ఉద్యోగిని.

అయితే ఇక్కడ అసలు విషయం ఏంటంటే మడక గ్రామం జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా పలు అవార్డులను అందుకోవడం గమనార్హం. ఏది ఏమైనా గ్రామీణ స్థాయి పశువైద్యశాలకు పక్కా భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం.లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు. జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వికరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- స్వచ్ఛత హి సేవా లో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" కార్యక్రమం - జి.ఎం లు నరేంద్ర సుధాకర రావు,కొలిపాక నాగేశ్వరరావు**





**రామగిరి, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):-** పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. రామగుండం-త్రీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జిఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా లో భాగంగా గురువారం ప్రత్యేకంగా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే కార్యమాన్ని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వివిధ గనులు, విభాగాలలోని కార్యాలయాలు, నివాస ప్రదేశాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి. హెచ్.వెంకట రమణ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు, మానసిక ఉల్లాసం

**- సింగరేణి సంస్థ ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ - కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలి - జిఎం లు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు**






**రామగిరి, సెప్టెంబర్ 25(ది క్రైమ్ న్యూస్):-** కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం కమ్యూనిటీ హాల్, సి.ఇ.ఆర్ క్లబ్ నందు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1% %2, రామగుండం-త్రీ -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పొరేట్-కొత్తగూడెం ఆరు రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని, ఆరోగ్యమైన ఉద్యోగులు ఉంటే, ఆరోగ్య సింగరేణి గా ఉంటుందన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి పి.మహేందర్, ఎస్వోటుజిఎం లు బండి నారాయణ, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్



రమేష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఫైనల్‌కు 12వ సారి భారత్ !

ఆసియా కప్ 2025లో, భారతీయ జట్టు చాలా మంచి ప్రదర్శన ఇచ్చి ఫైనల్ కి వెళ్ళింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీమ్ ఇండియా 5 మ్యాచ్‌లు గెలిచి సూపర్-4 రౌండ్‌లో అధిపత్యం చూపి, సెప్టెంబర్ 28న ఫైనల్ ఆడటానికి సిద్ధంగా ఉంది. ఇది ఇండియా ఆసియా కప్‌లో 12వ ఫైనల్. ఈ టోర్నమెంట్‌లో ఇండియా చాలా బాగా ఆడింది. గ్రూప్ స్టేజ్, సూపర్-4 రౌండ్‌లో టీమ్ ప్రతి మ్యాచ్‌లో తన శక్తి చూపించింది. ఫైనల్‌లో ఇండియాకి పాకిస్థాన్‌తో సమరం ఉండవచ్చు. ఇండియా ఆసియా కప్ చరిత్రలో 11సార్లు ఫైనల్ ఆడింది, అందులో 8సార్లు గెలిచింది. 1984, 1988, 1995, 1999, 2010, 2016, 2018, 2023లో భారత ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి ఇండియా కోసం యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడు. 5 ఇన్నింగ్స్‌లలో 248 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్, రెండు మ్యాచ్‌లలో అర్ధ శతకాలు కొట్టాడు, పాకిస్థాన్‌తో సూపర్-4లో 74 పరుగులు, బంగ్లాదేశ్‌తో 75 పరుగులు చేశాడు. అభిషేక్ దూకుడు బ్యాటింగ్ టీమ్ ఇండియాని ప్రతి మ్యాచ్ లో బలమైన స్థితిలో నిలబెట్టింది. అభిషేక్ రెండు సార్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కూడా గెలిచాడు. భారత్ గెలుపులో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సహకారం కూడా ముఖ్యమైంది. అయన ఈ టోర్నీలో 12 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో, రెండు బంతులకు రెండు వికెట్లు తీసి, ప్రతిపక్ష జట్టుని డిఫెన్స్‌లో పడేశాడు. అయన బౌలింగ్‌లో ఇండియా టీమ్‌కి చాల సార్లు ముఖ్యమైన విజయాలు అందిచింది. భారత్ ఇప్పుడు సెప్టెంబర్ 26న సూపర్-4లో ఆఖరి మ్యాచ్ శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే శ్రీలంక ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. కానీ ఈ మ్యాచ్ ఇండియాకి ఫైనల్ ముందు సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా ఫైనల్‌లో టైటిల్‌ని కాపాడుకోడానికి సిద్ధంగా ఉంది. సెప్టెంబరు 28న ఫైనల్‌లో పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్‌తో ఏదో ఒక జట్టుతో ఆడనుంది. బంగ్లాదేశ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తలపడనుంది. ప్రస్తుతానికి, ఆసియా కప్ సూపర్ 4 పట్టికలో పాకిస్తాన్ బంగ్లాదేశ్ కంటే ముందంజలో ఉంది, కానీ రెండు జట్లు 4 పాయింట్లతో ఉన్నాయి. నికర రన్ రేట్ మాత్రం వేరుగా ఉంది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఓడిస్తే, ఆసియా కప్ 2025లో భారతదేశం %జం% పాకిస్తాన్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం దుబాయ్‌లో నాల్గోసారి మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది . గాయం కారణంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చినందున, పాకిస్తాన్ కెప్టెన్ లిట్టన్ దాస్ రంగంలోకి దిగుతాడా అనేది కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో భారతదేశం యొక్క ఫామ్ ప్రశంసనీయం. ఐదు విజయాలతో, భారతదేశం అజేయంగా నిలిచింది. బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. పాకిస్తాన్ కూడా ఈ సీజన్‌లో భారతదేశం చేతిలో రెండుసార్లు ఓడిపోయింది. అందువల్ల, పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరుకున్నా, భారత జట్టు విజయానికి మంచి అవకాశం ఉందని భావిస్తారు.




# బిగ్ బాష్ లీగ్‌లోకి రవిచంద్రన్ అశ్విన్

భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచంలోని అత్యుత్తమ స్పిన్ బౌలర్లలో ఒకరైన రవిచంద్రన్ అశ్విన్.. ఆస్ట్రేలియాలోని ప్రముఖ బిగ్ బాష్ లీగ్ టీ20 టోర్నమెంట్‌లో ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. సిడ్నీ థండర్ జట్టు తమ 15వ బీబీఎల్ సీజన్ కోసం అశ్విన్‌ను తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీని ద్వారా బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న అత్యంత ప్రసిద్ధ, సీనియర్ భారతీయ ఆటగాడిగా రవిచంద్రన్ అశ్విన్ ఘనత సాధించారు. బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న మొదటి భారతీయ ఆటగాడు అశ్విన్ అని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ.. ఆ గౌరవం భారత అండర్-19 జట్టు మాజీ కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ కు దక్కుతుంది. ఉన్ముక్త్ చంద్ భారత క్రికెట్ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత, 2021-22 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికా కోసం క్రికెట్ ఆడుతున్నాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఐపీఎల్‌తో సహా భారత క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి పదవీ విరమణ చేసిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ టీ20 లీగ్‌లలో పాల్గొనడానికి అర్హులు. ఈ విధంగా చూస్తే, భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తర్వాత బిగ్ బాష్ లీగ్‌లో చేరిన రెండో భారతీయ ఆటగాడు, అత్యంత ప్రముఖ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్. రవిచంద్రన్ అశ్విన్ గతేడాది డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి, గత నెలలో ఐపీఎల్ టోర్నమెంట్ నుంచి తన రిటైర్మెంట్‌ను ప్రకటించారు. ఈ రిటైర్మెంట్ నిర్ణయమే అతనికి విదేశీ లీగ్‌లలో ఆడేందుకు మార్గం సుగమం చేసింది. 38 ఏళ్ల అశ్విన్ తన 221 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌తో సహా ఐదు జట్ల తరఫున ఆడి 187 వికెట్లు తీశారు. అంతర్జాతీయ స్థాయిలో 287 మ్యాచ్‌లలో 765 వికెట్లు పడగొట్టి, టెస్ట్ క్రికెట్‌లో 537 వికెట్లతో ప్రపంచంలో 7వ ప్రముఖ బౌలర్‌గా నిలిచారు. ఈ కొత్త ఒప్పందం గురించి రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "సిడ్నీ థండర్ జట్టు నన్ను ఎలా ఉపయోగించుకోబోతున్నారనే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. నన్ను ఆడించే విషయంలో వారికి ధైర్యం కూడా ఉంది. ఆ జట్టు నాయకులతో నేను జరిపిన సంభాషణలు చాలా బాగున్నాయి. డేవిడ్ వార్నర్ ఆడే విధానం నాకు చాలా ఇష్టం, మన కెప్టెన్ కూడా మనలాగే ఆలోచించడం ఎల్లప్పుడూ మంచి విషయం. థండర్ అభిమానుల కోసం నా అత్యుత్తమ ఆటను ప్రదర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని చెప్పారు. సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ మాట్లాడుతూ, "అశ్విన్ సిడ్నీ థండర్ జట్టును ఎంచుకోవడం నాకు చాలా గర్వంగా ఉంది. అతని ఉత్సాహం, విజయం సాధించాలనే కోరిక మమ్మల్ని ఆకర్షించాయి. టోర్నమెంట్ మధ్యలో అతని ప్రపంచ స్థాయి బౌలింగ్ జట్టుకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది. ఒక నాయకుడిగా, మార్గదర్శకుడిగా యువ ఆటగాళ్లకు అతని అనుభవం వెలకట్టలేనిది. పశ్చిమ సిడ్నీలో వేగంగా పెరుగుతున్న భారతీయ సమాజంతో అశ్విన్ అనుబంధం మాకు కొత్త అభిమానులను సృష్టిస్తుంది" అని అన్నారు. అశ్విన్ సిడ్నీ థండర్ జట్టులో డేవిడ్ వార్నర్, లాకీ ఫెర్గూసన్, సామ్ బిల్లింగ్స్, పాకిస్తాన్ ఆటగాడు షదాబ్ ఖాన్ వంటి స్టార్ ఆటగాళ్లతో కలిసి ఆడనున్నారు.




## టీమ్ సెలక్షన్‌పై మళ్లీ మొదలైన రగడ

సియా కప్ 2025 సూపర్-4 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్?కు చాలా నిరాశను మిగిల్చింది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో విఫలం అవ్వడమే కాక, యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ రనౌట్‌కు కూడా సూర్యకుమార్ మిస్‌కమ్యూనికేషన్ కారణమైంది. ఇక అవుట్ విషయంలో ఎడ్జ్ తగిలినా కూడా వెళ్లకపోవడంపై అభిమానులు, మాజీ క్రికెటర్లు తీవ్రంగా మండిపడ్డారు. సూర్యకుమార్ యాదవ్ ప్రదర్శన, అతని ప్రవర్తనపై ఆగ్రహించిన అభిమానులు, జట్టులోకి మళ్లీ శ్రేయస్ అయ్యర్‌ను తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. 12వ ఓవర్ తొలి బంతిని సూర్యకుమార్ బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో కట్ చేయగా, అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (75 పరుగులు, 37 బంతుల్లో) సింగిల్ కోసం క్రీజు వదిలి ముందుకు వచ్చాడు. కానీ సూర్యకుమార్ అతడిని వెనక్కి పంపాడు. ఈలోగా ఫీల్డర్ విసిరిన త్రోను ముస్తాఫిజుర్ అందుకొని బెయిల్స్‌ను ఎగరగొట్టాడు. దీంతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఈ మిస్‌కమ్యూనికేషన్‌కు సూర్యకుమార్ యాదవ్ కారణం కావడంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిషేక్ రనౌట్ అయిన అదే ఓవర్ చివరి బంతికి ముస్తాఫిజుర్ వేసిన బంతిని సూర్యకుమార్ ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించగా, బంతి అతని బ్యాట్‌కు ఎడ్జ్ తగిలి కీపర్ చేతుల్లో పడింది. అయితే, బంగ్లాదేశ్ ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేసినా అంపైర్ స్పందించలేదు. దీంతో వారు రివ్యూ తీసుకున్నారు. రీప్లేలలో స్పష్టంగా కనిపించడంతో సూర్యకుమార్ అవుట్ అని తేలింది. అయితే, బ్యాట్‌కు గట్టిగా బంతి తగిలిన విషయం తెలుసున్నప్పటికీ, సూర్యకుమార్ క్రీజులోనే ఉండిపోవడం, థర్డ్ అంపైర్ నిర్ణయం కోసం ఎదురుచూడటంపై ఫ్యాన్స్ తీవ్ర విమర్శలు చేశారు. "ఎడ్జ్ ఇంత స్పష్టంగా, బలంగా తగిలినా, ఏ క్రీడాకారుడైనా మైదానం నుంచి వెళ్లిపోయేవాడు. కానీ సూర్యకుమార్ యాదవ్ సిగ్గు లేకుండా క్రీజులోనే నిలబడ్డాడు" అంటూ కొంతమంది ఫ్యాన్స్ మండిపడ్డారు. దీనిని జెంటిల్‌మ్యాన్ గేమ్‌కు విరుద్ధంగా, అన్‌స్పోర్ట్స్ మ్యాన్ లైక్ కండక్ట్ అని కూడా ఫ్యాన్స్ అభివర్ణించారు. ఈ టోర్నమెంట్‌లో సూర్యకుమార్ ఫామ్ (7లి, 47లి, 0, 5) బాగోలేదు. కేవలం 11 బంతుల్లో 5 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ దారుణమైన ప్రదర్శనతో ఫ్యాన్స్ సూర్య స్థానంలో వేరొకరిని తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఓ అభిమాని సోషల్ మీడియాలో.. "బీసీసీఐకి నా విన్నపం ఏంటంటే.. శ్రేయస్ అయ్యర్‌ను టీ20 ఫార్మాట్‌లో తిరిగి తీసుకురావాలి. సూర్యకుమార్ యాదవ్‌కు విశ్రాంతి ఇవ్వాలి. అతడు కేవలం కెప్టెన్ పదవిని భర్తీ చేయడానికి మాత్రమే ఉన్నాడు. గత 10 టీ20ల్లో అతని యావరేజ్ 17 కన్నా తక్కువ ఉంది. సీటు ఫిక్స్ అయితే ఇలాగే ఉంటుంది" అని కామెంట్ చేశాడు. శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకోవాలని, ముఖ్యంగా మిడిల్ ఆర్డర్‌లో అతడు చాలా మంచి ఆటగాడని అభిమానులు తమ అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు.


## పాకిస్థాన్ ఆటగాళ్లపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు

భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ లో అతిగా ప్రవర్తించిన ఆ ఇద్దరు పాక్ క్రికెటర్స్ పై భారత్ క్రికెట్ బోర్డు చర్యలకు ఉపక్రమించింది. ఈవిషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ-మెయిల్ రూపంలో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. పాక్ ప్లేయర్లు హారిస్ రవూఫ్, ఫర్హాన్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరే అవకాశం ఉంది. వారు ఇవ్వని పక్షంలో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఎదుట వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది. భారత్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేసిన తర్వాత గన్‌షాట్ చూపిస్తూ హావభావాలు ప్రదర్శించాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి చేష్టలకు పాల్పడటం విమర్శలకు దారితీసింది. తన సెలబ్రేషన్స్‌ను ఫర్హాన్ సమర్థించుకొనేందుకు ప్రయత్నించాడు. అప్పటికప్పుడు అలా సంబరాలు చేసుకున్నా..బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను అని వ్యాఖ్యానించాడు. హారిస్ రవూఫ్ ఏకంగా జెట్ ఫ్లైట్‌లు కూలినట్లు 6-0 అని సైగలు చూపించాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్ విమానాలను తమ సైన్యం కూల్చేసిందని పాక్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేసేలా హారిస్ చేష్టలు ఉన్నాయనేది ప్రధాన విమర్శ. ఇక భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో వాగ్వాదానికీ దిగాడు. ఇప్పటికే రిఫరీ విషయంలో అవమానాలు ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్‌పై అక్కసును మాత్రం వదలట్లేదు. టీమ్‌ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌పై భారత్ విజయం సాధించింది. ఆ గెలుపును పహల్గాం ఉగ్రదాడి బాధితులు, భారత సైన్యానికి అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడించాడు. ఇప్పుడు అదే పాక్ కడుపు మంటకు కారణమైంది. సూర్య వ్యాఖ్యలు రాజకీయపరంగా ఉన్నాయంటూ ఐసీసీ దృష్టికి పీసీబీ తీసుకెళ్లింది.

## ఆటను క్రీడాస్ఫూర్తితో ఆడాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్

ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించిన విషయం పెద్ద వివాదానికి దారితీసిన నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ అయిన శశిథరూర్ దీనిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్‌పై మనకు ఎంత బలమైన భావోద్వేగాలు ఉన్నప్పటికీ.. ఒకసారి ఆడాలని నిర్ణయించుకుంటే, దానిని క్రీడాస్ఫూర్తితో ఆడాలి" అని కార్గిల్ యుద్ధ సమయంలో జరిగిన మ్యాచ్‌ను ఉదాహరణగా శశి థరూర్ పేర్కొన్నారు. భారత్, పాకిస్తాన్ జట్లు ఆసియా కప్ ఫైనల్లో మళ్లీ తలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హ్యాండ్‌షేక్ వివాదం గురించి శశిథరూర్ మాట్లాడారు. రాజకీయాలు, సైనిక ఘర్షణలను ఆటతో కలపకూడదని ఆయన గట్టిగా చెప్పారు. "నా వ్యక్తిగత అభిప్రాయం ఏమిటంటే, పాకిస్తాన్‌పై మనకు అంత బలమైన భావాలు ఉంటే, మనం వారితో అసలు ఆడే ఉండకూడదు. కానీ ఒకసారి వారితో ఆడాలని నిర్ణయించుకున్న తర్వాత, మనం దానిని క్రీడా స్ఫూర్తితో ఆడాలి, వారితో కరచాలనం చేసి ఉండాలి." అని శశిథరూర్ అన్నారు."మనం గతంలో కూడా ఇలా చేశాం. 1999లో కార్గిల్ యుద్ధం తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు ఇంగ్లాండ్‌లో జరిగిన ప్రపంచ కప్‌లో మనం పాకిస్తాన్‌తో ఆడాం. మన సైనికులు సరిహద్దులో దేశం కోసం ప్రాణ త్యాగం చేస్తున్న ఆ రోజుల్లో కూడా మనం పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేశాం. ఎందుకంటే క్రీడా స్ఫూర్తి అనేది దేశాలు, సైన్యాల మధ్య జరిగే విషయాల కంటే భిన్నమైంది. ఇది నా అభిప్రాయం." అని శశి థరూర్ వెల్లడించారు. అంతేకాకుండా భారత్, పాకిస్తాన్ క్రికెటర్ల నుంచి వ్యక్తమైన ప్రతిస్పందనలు క్రీడా స్ఫూర్తి లేకపోవడాన్ని తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. "మొదటిసారి అవమానించబడిన పాకిస్తాన్ జట్టు రెండోసారి మనపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంటే, అది రెండు వైపులా క్రీడా స్ఫూర్తి లేదు అనడానికి నిదర్శనం" అని ఆయన అన్నారు. ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో తీవ్రవాద దాడిలో బాధితుల పట్ల గౌరవం ప్రకటించే విధంగా, పాకిస్తాన్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలో భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారు. దీనికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ ఆటగాళ్లు మైదానంలో రెచ్చగొట్టే సైగలను ప్రదర్శించారు. పాక్ ఆటగాడు సాహిబ్జాదా ఫర్హాన్ తన హాఫ్ సెంచరీని "గన్ పేల్చినట్లు" సైగ చేస్తూ జరుపుకున్నాడు. పాక్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ భారత సైనిక చర్యను ఎగతాళి చేస్తూ "రఫేల్"ను కూల్చివేసినట్లు సైగ చేశాడు. ఈ చర్యలకు గానూ బీసీసీఐ పాకిస్తాన్ ఆటగాళ్లపై ఐసీసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. దీనికి ప్రతిగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తీవ్రవాద దాడి గురించి మాట్లాడి ఆటలో రాజకీయాలు కలిపారని ఐసీసీకి ఫిర్యాదు చేసింది. ఇరు దేశాల క్రికెట్ బోర్డులు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంతో ఈ వివాదం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే కార్గిల్ యుద్ధ కాలాన్ని ఉదాహరణగా చూపిస్తూ శశి థరూర్ మాట్లాడారు.




## వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం జట్టు ప్రకటన

### రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లకు దక్కని చోటు

అక్టోబరు నుంచి వెస్టిండీస్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలో పనిచేసిన సెలెక్షన్ కమిటీ 15 మందితో టీమ్‌ను సమకూర్చింది. కానీ, ఇందులో రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లేకపోవడం టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేసింది. రాబోయే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త టీమ్‌ను ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. విండీస్ జట్టుతో జరగనున్న ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తాడు. గిల్ తొలిసారి స్వదేశంలో జరిగే టెస్టు సిరీస్‌కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా కాలి బొటనవేలు గాయం నుంచి ఇంకా కోలుకోని కారణంగా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోలేదు. టెస్టు జట్టులో పంత్ లేకపోవడం ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేసింది. పంత్ ఉంటే టీమ్‌ఇండియా కష్టాల్లో ఉంటే ఆదుకునేవాడని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మరోవైపు ఐపీఎల్ లో అద్భుతంగా రాణించిన బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా జట్టులోకి చేర్చుకోవడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. జట్టులో మిడిల్ ఆర్డర్ బలమైన వీరిద్దరూ లేని టీమ్‌ఇండియాను ఊహించడం కష్టమని వారి ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. 2025 ఆసియా కప్ ఫైనల్ ఆదివారం (సెప్టెంబర్ 28) దుబాయ్‌లో జరిగిన నాలుగు రోజుల తర్వాత అనగా అక్టోబర్ 2 నుండి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సిరీస్ ఓపెనింగ్ మ్యాచ్ జరుగుతుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది. వెస్టిండీస్‌తో జరగనున్న ఈ టెస్టు సిరీస్‌కు బీసీసీఐ ప్రకటించిన జట్టు.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్ జగదీశన్.

## అభిషేక్ సిక్సర్ల రికార్డు..



సూపర్ ఫామ్ లో ఉన్న భారత విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ తన ఖాతాలో మరో అరుదైన రికార్డును వేసుకున్నాడు. బుధవారం దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుతమైన అర్ధ సెంచరీ (37 బంతుల్లో 75, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ క్రమంలో అసియాకప్ ఒక ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్ గా కొత్త రికార్డును నెలకొల్పాడు. కేవలం 5 మ్యాచ్ ల్లోనే తను ఈ ఘనత సాధించడం విశేషం. గతంలో ఈ రికార్డు శ్రీలంకకు చెందిన ఓపెనర్ సనత్ జయసూర్య పేరిట ఉంది. 2008 ఎడిషన్ లో తను 14 సిక్సర్లు బాదడం విశేషం. అప్పుడు ఈ టోర్నీ వన్డే ఫార్మాట్ లో జరిగింది. టోర్నీ ఇప్పటివరకు 16 సిక్సర్లు బాదిన అభిషేక్.. బంగ్లాపై మ్యాచ్ లో ఐదు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తన జోరుతో మైదానంలోని ప్రత్యర్థి బౌలర్లు చేష్టలుడిగి చూస్తూ ఉండి పోయారు. భారీ సిక్సర్లతో తన జోరును కొనసాగిస్తూ, కేవలం 25 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న అభిషేక్.. సెంచరీ సాధిస్తాడని అభిమానులు ఆశించారు. గత మ్యాచ్ లో కూడా 70ం స్కోరు చేసిన అభిషేక్.. ఈసారి కూడా ఫ్యాన్స్ ను నిరాశపరుస్తూ మళ్లీ 70ం స్కోరుపైనే ఔటయ్యాడు. అయితే ఈసారి రనౌట్ రూపంలో తను ఔటవడం అభిమానులను షాక్ కు గురిచేసింది. ఇక సూపర్-4లో శ్రీలంకతో చివరి లీగ్ మ్యాచ్ తోపాటు ఫైనల్ (అర్హత సాధించడం దాదాపు ఖాయమే) మ్యాచ్ ఉండటంతో తన సిక్సర్ల సంఖ్యను మరింత పెంచుకోవాలని శర్మ అభిమానులు కోరుకుంటున్నారు. ఈనెల 26న లంకతో, ఫైనల్ మ్యాచ్ ఈనెల 28న జరుగుతుంది. ఇక ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ బెర్తు సాధిస్తుందన్న అంచనాతో బరిలోకి దిగిన భారత్.. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసి, భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది. నిజానికి ఇన్నింగ్స్ ఆరంభంలో అభిషేక్ చేసిన విధ్వంసంతో ఇండియా భారీ స్కోరు సాధిస్తుందని భావించినా, మిడిలార్డర్ విఫలం కావడంతో అనుకున్నదానికంటే చాలా తక్కువ స్కోరుకే పరిమితం అవ్వాల్సి వచ్చింది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా (29 బంతుల్లో 38, 4 ఫోర్లు, ఒక సిక్సర్)తో సమయోచిత బ్యాటింగ్ తో జట్టుకు మంచి స్కోరును అందించే ప్రయత్నం చేశాడు. మరో ఓపెనర్ శుభమాన్ గిల్ (29) కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఇక బౌలర్లలో రిషాద్ హుస్సేన్ రెండు వికెట్లతో రాణించాడు. ముస్తాఫిజుర్ రహ్మాన్ టీ20ల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. దీంతోఈఘనత సాధించిన తొలి బంగ్లా దేశీప్లేయర్ గా తను రికార్డులకెక్కాడు.

## ఫైనల్ ముందు టీమిండియాను వెంటాడుతున్న భయం ఏంటి?

ఆసియా కప్ 2025లో టీమిండియా అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా గ్రూప్ దశలో అప్రతిహతంగా విజయాలను సాధించింది. సూపర్-4 రౌండ్‌లోనూ బలమైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను వరుసగా ఓడించి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు బలంగా కనిపిస్తున్నా.. భారత జట్టును ఓ భయం వెంటాడుతోంది. అదే.. దారుణమైన ఫీల్డింగ్ వైఫల్యం. టీమిండియా వరుసగా 2 సూపర్-4 మ్యాచ్‌లలో చేసిన ఈ పెద్ద పొరపాటే ఫైనల్లో టైటిల్‌ను దూరం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పాకిస్తాన్ జట్టుతో జరిగిన కీలకమైన సూపర్-4 మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు చూపించిన ప్రదర్శన ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. జట్టు ఏకంగా 5 క్యాచ్‌లు వదిలేసింది. అంతే కాకుండా ఓ సులవైన రనౌట్ అవకాశాన్ని కూడా కోల్పోయింది. అంటే 6 వికెట్లు తీసే అవకాశాలను వదులుకోవడం ప్రపంచ స్థాయి జట్టుగా పేరున్న భారత్ కు తగని విషయం. ఈ వైఫల్యం జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. పాకిస్థాన్‌పై చేసింది ఒక్క మ్యాచ్ పొరపాటు అనుకుంటే.. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఫీల్డింగ్‌లో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఆ మ్యాచ్‌లోనూ భారత ఆటగాళ్లు 5 క్యాచ్‌లు వదిలేశారు. ఇందులో అత్యంత విచిత్రమైన అంశం ఏమిటంటే, ఈ 5 క్యాచ్‌లలో ఏకంగా నాలుగు క్యాచ్‌లు కేవలం ఒకే బ్యాట్స్‌మెన్ సైఫ్ హసన్ ఇచ్చినవే. "క్యాచెస్ విన్ మ్యాచెస్" (క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి) అనే సూత్రం క్రికెట్‌లో అందరికీ తెలిసిందే. సూపర్-4 మ్యాచ్‌లలో తక్కువ బలమైన జట్లపై ఈ పొరపాట్లు చేసినా విజయం సాధించినప్పటికీ, ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లలో ఇలాంటి చిన్న పొరపాటు కూడా జట్టుకు భారీ నష్టాన్ని, టైటిల్‌ను కోల్పోయే ప్రమాదాన్ని కలిగించవచ్చు. ప్రపంచ స్థాయి జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్‌కు ముందు తమ ఫీల్డింగ్ లోపాలను తక్షణమే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ చేరినా.. కప్పు గెలిచే అవకాశం చేజారే ప్రమాదం ఉంది. ఫైనల్‌లో టీమిండియా తమ ఫీల్డింగ్‌ను పటిష్టం చేసుకొని టైటిల్‌ను గెలుచుకుంటుందో లేదో వేచి చూడాలి.

# వ్యాపారం

# నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,




ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు



ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్నిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.




## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



## పర్యాటకులకు శుభవార్త..
## ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# పసుపు పాలా..? పసుపు నీళ్లా..?

## ఆరోగ్యానికి ఏది బెటర్.. అసలు విషయం తెలిస్తే..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే పసుపును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాస్తాయి.. పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే, పసుపు ప్రయోజనాలను పొందే విషయానికి వస్తే, రెండు ప్రసిద్ధ ఎంపికలు ఉన్నాయి.. చాలా మంది పసుపు పాలు లేదా పసుపు నీరు.. తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ కూడా ఆరోగ్యానికి మంచిదే.. రెండు పానీయాలు చాలా ప్రయోజనాలను అందిస్తాయి.. అయితే ఏది మంచిది? దేని వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయి అనే విషయాలపై తరచూ సందేహం వ్యక్తమవుతుంటుంది.. పసుపును ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని.. అయితే.. వ్యక్తిగత అవసరాలు.. పానీయాల నుంచి మీరు పొందాలనుకుంటున్న ఆరోగ్య ప్రయోజనాలపై మీ ఎంపిక ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.పసుపు పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. శోథ నిరోధక లక్షణాలు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది.. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు పాలు తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు, కీళ్ల వాతం ఇంకా వంటి ఇన్ఫ్లమేటరీ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ బూస్టర్: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇంకా రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఉన్నాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తాగడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. ఇది శరీరం అంటువ్యాధులు, పలు వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. పసుపు పాలు అపానవాయువు, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.నిద్రను మెరుగుపరుస్తుంది : వెచ్చని పాలు శాంతపరిచే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. పసుపుతో కలిపినప్పుడు, ఇది విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది.. ఇంకా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపు నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. నిర్విషీకరణ: పసుపు కాలేయాన్ని శుభ్రపరచడానికి, శరీరంలోని మొత్తం నిర్విషీకరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది.. బరువు నియంత్రణ: జీవక్రియను నియంత్రిస్తుంది. ఇంకా వాపును తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆరోగ్యకరమైన చర్మం: పసుపు నీరు తాగడం వల్ల దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల క్లియర్, గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పాలు వలె, పసుపు నీరు కూడా పిత్త ఉత్పత్తిని పెంచడం, జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

# నాన్‌స్టిక్ పాత్రల్లో వంట చేస్తే ఎంత డేంజరో తెలుసా?

## పాత తరం పద్ధతులే బెటర్




శరీరంలోని పోషకాహార లోపాలను పూరించడం నుంచి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వరకు ఆహారం కీలక పాత్ర వహిస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. శరీరానికి వచ్చే వ్యాధుల్లో 56 శాతం తప్పుడు ఆహార అలవాట్ల వల్లే వస్తున్నాయట. సమతుల్య ఆహారంపై మార్గదర్శకాలను కూడా ప్రచురించింది. నాన్ స్టిక్ పాత్రల్లో ఆహారం వండడం వల్ల ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆరోగ్యం కోసం మట్టి పాత్రల్లో వండాలని సిఫార్సు చేస్తోంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలో వివిధ వ్యాధులకు కారణమవుతుంది. అయితే మనం ఏ పాత్రలు వాడుతున్నామో, ఎలా వండుతున్నామో ఓసారి గమనించుకోవాలి. నేటి కాలంలో ప్రతి ఒక్కరి ఇళ్లలో నాన్‌స్టిక్ పాత్రల వినియోగం పెరిగిపోయింది. పాతకాలం నాటి మట్టి పాత్రల వాడకం తగ్గిపోయింది. ఆరోగ్యాన్ని పాడుచేసే నాన్‌స్టిక్ వంటసామాన్లు వంటగది నిండా ఆక్రమించాయి. కానీ నాన్ స్టిక్ పాత్రలను ఉపయోగించకుండా దూరంగా ఉండాలని సూచిస్తోంది. బదులుగా పర్యావరణ అనుకూలమైనది మట్టి కుండలలో వండాలని సిఫార్సు చేస్తుంది. అలాగే ప్రోటీన్ సప్లిమెంట్లకు కూడా దూరంగా ఉండాలని చెబుతోంది. అవి నిర్జలీకరణం, పోషకాల అసమతుల్యతకు కారణమవుతాయట. వీటివల్ల మూత్రపిండాలు కూడా దెబ్బతింటాయని పేర్కొంది. సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టాలని, మట్టిపాత్రల్లో వంట చేయడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని చెబుతోంది. మట్టిపాత్రల్లో వంట చేయడం వల్ల ఏంటీ ప్రయోజనం? తక్కువ నూనె మట్టి పాత్రల్లో రుచిగా వంట చేయొచ్చు. అలాగే ఆహారం సహజ రుచి అలాగే ఉంటుంది. ఆహారంలోని పోషక విలువలు కూడా కోల్పోవు. బదులుగా ఆహారంలో యాసిడ్ పరిమాణం తగ్గుతుంది. మట్టి కుండల్లో వండడం వల్ల కూడా ఆహారంలోకి హానికరమైన రసాయనాలు విడుదల కావు. ఇలాంటి ఆహారం తింటే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. నిజానికి, అధిక ఉష్ణోగ్రతల వద్ద నాన్‌స్టిక్ పాన్‌లలో వండడం వల్ల విషపదార్థాలు విడుదలవుతాయి. ఇది ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణం అవుతుంది. అందుకే మట్టి కుండలలో వండాలని అలాగే స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలలో ఆహారాన్ని తినాలని సిఫార్సు చేస్తోంది. అవి ఇతర లోహ పాత్రల కంటే మన్నికైనవి. పరిశుభ్రమైనవి. పైగా శుభ్రం చేయడం కూడా చాలా సులభం. వంటేకాదు మట్టి లేదా సిరామిక్ పాత్రల్లో ఆహారాన్ని భుజించవచ్చు కూడా.

# అదీ లెక్క.. ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.. గుండె జబ్బులు పరార్



ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది. దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే..గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌నుడిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.

# ఇలా చేస్తే.. పాడైపోయిన లివర్ ఒక్క దెబ్బతో శుభ్రం అవుతుంది..



మన శరీరంలో అన్నింటికంటే ఎక్కువ బాధ్యతలు నిర్వర్తించే అవయవం లివర్. మనం తినే ఎరువులు, పురుగు మందులు, కార్బైడ్ దోషాలు, మనం మింగిన మందుల్లో ఉండే కెమికల్ దోషాల్ని క్లీన్ చేసేది లివర్.అలానే వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్‌ని క్లియర్ చేసేది లివర్. అలాగే మన శరీరంలోని వివిధ రకాల టక్సిన్లను బ్రేక్ డౌన్ చేసి బయటకు పంపేది లివర్. ఇంకా ఎన్నో పనులు చేసే లివర్‌ను ఈ మధ్య ఇబ్బంది పెడుతున్న పెద్ద సమస్య ఫ్యాటీ లివర్. అలానే లివర్ సాగిపోవడం, గట్టిపడిపోవడం వంటి కేసులు కూడా చూస్తున్నాం. అలానే లివర్ సిర్రోసిస్ సమస్యలు కూడా ఈ మధ్య ఎక్కువగా వింటున్నాం. అవసరానికి మించి నూనె పదార్థాలు, కొవ్వు పదార్థాలు ఎక్కువ తినడం వల్ల లివర్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని.. ప్రకృతి వైద్యులు మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు. లివర్‌ను రక్షించిండానికి మెడిసిన్స్ కూడా పెద్దగా ఉపయోగపడవని ఆయన చెప్పారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడమే లివర్‌కు మెడిసిన్ అని చెప్పారు. లివర్‌కు సూక్ష్మ పోషకాలు కావాలని.. అవి వండిన ఆహారాల్లో ఉండవని మంతెన చెబుతున్నారు. రోజులో 60 శాతం అయినా ఉడకని ఆహారం తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల విటమిన్స్, మినరల్స్ అందుతాయంటున్నారు. మధ్యాహ్నం మాత్రమే ఉడికిన ఆహారం తీసుకుని.. మార్నింగ్, ఈవెనింగ్.. జ్యూసులు, మొలకెత్తిన గింజలు, పండ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇవి మీ లివర్‌ను తిరిగి హెల్దీ చేయడంలో సాయపడతాయంటున్నారు. అలానే సాయత్రం 7 లోపు డిన్నర్ కంప్లీట్ చేయడం వల్ల లివర్ తనను తాను రికవర్ చేసుకుంటుందని మంతెన చెబుతున్నారు.

# ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా..? ఇది తప్పక తెలుసుకోండి..!



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆసమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే..వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు. అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈసమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి..పైవార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వార్నీ వెల్లుల్లి తొక్కలకు ఇంతుందా..? తెలిస్తే.. ఇకపై భద్రంగా దాచుకోవాల్సిందే..!



వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాని తొలగించిడంలో ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ చర్మానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పొట్టును పేస్ట్‌లా తయారు చేసి దాంట్లో కాస్త నీళ్లు కలిసి వాడుకోవాలి. దీనిని దురద, పింపుల్స్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది. అలాగే అనారోగ్య సమస్యల బారిన పడకుండా రక్షిస్తుంది. ఇతర దీర్ఘకాలిక వ్యాధులను కూడా తొలగిస్తుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొచెం నీళు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. పాదాల వాపును తగ్గించడానికి మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# షుగర్ లెవల్స్ రోజరోజుకూ పెరిగిపోతున్నాయా.. ఇలాచేస్తే కంట్రోల్ అవ్వడం ఖాయం!

ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. కొత్త కొత్త సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఎక్కువగా అందరూ ఇబ్బంది పడే సమస్యల్లో డయాబెటీస్ కూడా ఒకటి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. డయాబెటీస్ ఉన్నవారు ఖచ్చితంగా కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి రోజురోజుకూ ముదిరి.. ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. డయాబెటీస్‌కు ఇంకా సరైన మెడిసిన్ రాలేదు. కేవలం కొన్ని రకాల జాగ్రత్తలతో మాత్రమే నియంత్రణ చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. మధుమేహాన్ని కంట్రోల్ చేసే ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగు అనేది ఎంతో ఆరోగ్యకరమైనది. సరిగ్గా వాడుకుంటే పెరుగుతో ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. పెరుగులో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయి. మరి ఇంత ఆరోగ్యకరమైన పెరుగుతో డయాబెటీస్‌ను ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగుతో షుగర్ కంట్రోల్.. పెరుగు శరీరానికి రక్షణ కవచంలా పని చేస్తుంది. చాలా మంది పెరుగును అన్నంతో కలిపి తింటారు. అలా కాకుండా.. డయాబెటీస్‌తో ఉన్నవారైనా, లేనివారైనా.. ప్రతిరోజూ ఒక కప్పు పెరుగును తినడం వల్ల డయాబెటీస్ బారిన పడకుండా ఉంటారు. ఉన్నవారు కూడా నెల రోజుల్లో తగ్గించుకోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఇటీవల చేసిన కొన్ని అధ్యయనాల్లో ఈ విషయం బయట పడింది. కాబట్టి మీరు కూడా షుగర్ వ్యాధితో బాధ పడేవారు అయితే పైన చెప్పిన విధంగా ఫాలో అయి.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోండి. పెరుగు తినడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. పెరుగుతో ఇతర బెనిఫిట్స్: 1. పెరుగును తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు, ముడతలు, మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అలాగే జుట్టు కూడా బలంగా, దృఢంగా ఉంటుంది. 2. నిత్యం పెరుగును తీసుకుంటే రక్తపోటు కంట్రోల్ అవుతుంది. అలాగే గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. 3. పెరుగును తీసుకోవడం వల్ల అన్ని రకాల పొట్ట సమస్యలు దూరం అవుతాయి. దీంతోమలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. 4. నిత్యం పెరుగు తీసుకోవడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. పెరుగులో ఫైబర్ కారణంగా.. కొద్దిగా తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. కాబట్టి ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. 5. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పెరుగు తింటే తక్షణమే శక్తి అంది.అలసట, నీరసం దూరం అవుతాయి.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

## రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబర్25:**తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి



లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట పరిచయం లేని యువకులు

## - ప్రేమ పేరుతో నయవంచన - ముగ్గు బాలికలపై అత్యాచారం - చివరకు ఫోక్సో కింద జైలుకు

**హైదరాబాద్, సెప్టెంబర్25:** అసలు పరిచయమే లేని ముగ్గురు బాలికలను ప్రేమిస్తున్నామని మాయమాటలు చెప్పి.. వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు ముగ్గురు యువకులు. బాలికలను హైదరాబాద్ నగరం నుంచి యాదగిరి గుట్టకు తీసుకెళ్లి అక్కడ ఓ లాడ్జ్‌లో అత్యాచారం చేశారు. హైదరాబాద్ అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడుతూ.. ప్రేమిస్తున్నట్లు- చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురి బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సిలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్టు- పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ(22), పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్(21) గా పోలీసులు గుర్తించారు.

# నా బొందిలో ప్రాణమున్నంత వరకు అభివృద్ధి చేస్తా : స్టాలిన్

**చెన్నై, సెప్టెంబర్25:** తన బొందిలో ప్రాణమున్నంతవరకూ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి దివంగత నేత కరుణానిధిని ఆదర్శంగా తీసుకుని శ్రమించడమే కాకుండా, అందరికీ అన్ని సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. గురువారం ఉదయం తన నియోజకవర్గం కొళత్తూరులో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పెరంబూరు పేపర్‌మిల్స్ రోడ్డులో రూ.8.20 కోట్లతో మురసొలి మారన్ ఉద్యానవనం పునర్నిర్మాణ పనులకు, కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.13.95 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొళత్తూరు నియోజకవర్గంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.8.65 కోట్లతో నిర్మించిన రెండు పాఠశాల భవనాలు, పునర్నించిన ఫుట్‌బాల్ మైదానాన్ని ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత జవహర్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు సహాయాలు అందజేశారు. చివరగా పెరియార్ నగర్ క్రీడామైదానంలో అనితా అఛీవర్స్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 126 మంది విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్‌టాపలు, సర్టిఫికెట్లు, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన సొంత నియోజకవర్గం కొళత్తూరులో అడుగుపెట్టగానే తనలో సంతోషం ఏర్పడుతుందని, ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆనందిస్తున్నానని చెప్పారు. రెండు గంటలపాటు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని అనితా అచీవర్స్ అకాడమీలో విద్యార్థులందరినీ చూడగానే తనలో మరింత చురుకుదనం ఆవహిస్తోందని చెప్పారు. ఈ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నవారంతా తమ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలలో మరింతగా ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ యుగంలో అంతర్జాలంలో లభించన సమాచారం అంటూ ఏదీ లేదని, అన్వేషిస్తే అన్ని వివరాలు అర్థమవుతాయన్నారు. ఆన్‌లైన్ కోర్సులపై కూడా యువత దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో మంత్రి పీకే శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎంపీ డాక్టర్ కళానిధి వీరాసామి, రాజ్యసభ సభ్యుడు గిరిరాజన్, ఎమ్మెల్యేలు తాయగం కవి, జోసెఫసామువేల్, వెట్రి అళగన్, డిప్యూటీ మేయర్ మహేషకుమార్, డీఎంకే స్థానిక నాయకులు నాగరాజన్, ఐసీఎఫ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

## నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

## ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్, సెప్టెంబర్25** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# హైడ్రోజనే భవిష్యత్తు ఇంధనం

## కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరీ

**పాట్నా: సెప్టెంబర్25:** హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హైలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి4,2023నరూ.19,744కోట్లవ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది.

# దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయీకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

## కాత్యాయినీగా దర్శనమిచ్చిన అమ్మవారు



**విజయవాడ, సెప్టెంబర్25** దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది.మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది.శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు..అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని,ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ అలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.

# ఎవరి కోసం పార్టీ తలవంచదు

## అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి

**చెన్నై, సెప్టెంబర్25:** అన్నాడీఎంకే ఎవరికీ తలవంచదని, మిత్రపక్షాలను బానిసలుగా చూడటం డీఎంకే నైజమని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) వ్యాఖ్యానించారు. 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో నియోజకవర్గాల వారీగా ఈపీఎస్ చేస్తున్న ప్రచారయాత్ర బుధవారం నీలగిరి జిల్లాలోని గూడలూరు నియోజకవర్గానికి చేరుకుంది. దేశంలోనే ఉన్నత విద్యలో తమిళనాడును అగ్రస్థానంలో నిలిపిన ఘనత అన్నాడీఎంకే ప్రభుత్వానిదేనని, అందుకే ఆ రంగానికి అధిక నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగి రాష్ట్రానికి రావాల్సిన నిధులను, పథకాలను ఏ మాత్రం జాప్యం లేకుండా పొందడంతో పాటు కేంద్రాన్ని మెప్పించి ప్రభుత్వ వైద్యకళాశాలలను కూడా తీసుకొచ్చింది అన్నాడీఎంకే ప్రభుత్వమేనని, అయితే ఈ డీఎంకే హయాంలో ఇలాంటి ఏ పథకాన్నికూడా తీసుకురాలేపోయారని విమర్శించారు. దేశంలో అధికంగా అప్పులు చేయడంలో తమిళనాడు అదర్శవంతంగా ఉం దని, అవినీతి, కమీషన్, కరప్షన్‌లో కూడా డీఎంకేకు సాటి ఎవరూలేరని ఈపీఎస్ ధ్వజమెత్తారు. 1999లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ కూటమిలో డీఎంకే చేరిందని, ఆ ఎన్నికల్లో గెలవడం ద్వారా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో డీఎంకే తరుపున మురసొలిమారన్ కేంద్రమంత్రిగా పనిచేశారని, అప్పుడు బీజేపీని మంచిపార్టీగా డీఎంకే అభివర్ణించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీని మతవాద పార్టీగా డీఎంకే విమర్శించడం సరికాదన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎమర్జెన్సీ చట్టం అమలుకు వచ్చిందని, అప్పుడు డీఎంకే నేతలతో పాటు స్టాలిన్‌ను కూడా జైలుకెళ్లారని, అయితే తమను జైలుపాలు చేసిన కాంగ్రెస్ తో ఎందుకు పొత్తు కుదుర్చుకున్నారో ఆ భగవంతునికే ఎరుకన్నారు.

# మాజీ సీఎం కుమారుడి అరెస్టు


**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ కొడుకు చైతన్య బఘేల్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో అంటి కరప్షన్ బ్యూరో , ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ సెప్టెంబర్ 24, బుధవారం చైతన్యతో పాటు మరో వ్యక్తి దీపెన్ చావ్డాను కూడా అదుపులోకి తీసుకున్నాయి. ఇద్దరినీ ప్రత్యేక ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కోర్టులో హాజరుపరిచారు, అక్టోబర్ 6 వరకు వారిని ఏసీబీ/ఈఓడబ్ల్యూ కస్టడీకి అప్పగించారు. 2019 నుంచి 2022 వరకు భూపేశ్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్ విలువ దాదాపు 2,500 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకారం, చైతన్య బఘేల్ ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించారు. ఈ కుంభకోణంలో సుమారు 1,000 కోట్ల రూపాయల అక్రమ ఆదాయాన్ని చైతన్య నిర్వహించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. అక్రమ నిధులను దాచడానికి, బదిలీ చేయడానికి ఇతర సభ్యులతో కలిసి కుట్ర పన్నినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్‌లో మద్యం అమ్మకాల నుంచి కమీషన్లు, చట్టవిరుద్ధమైన మద్యం అమ్మకాల ఆదాయం, రాష్ట్రంలో లాభదాయకమైన మద్యం వ్యాపారాన్ని నియంత్రించేందుకు డిస్టిలర్లతో కుమ్మక్కై లంచాలు తీసుకోవడం వంటివి ఉన్నాయి. చైతన్య బఘేల్ తరపు న్యాయవాది ఫైసల్ రిజ్వీ ఈ అరెస్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. చైతన్యపై ఎలాంటి ఆధారాలు లేకుండానే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఏసీబీ/ఈఓడబ్ల్యూ దాఖలు చేసిన ప్రధాన చార్జ్‌షీట్ ఆ తర్వాత సమర్పించిన అనుబంధ చార్జ్‌షీట్‌లలో చైతన్య పేరు నిందితుడిగా లేదని ఆయన స్పష్టం చేశారు. 45 మంది నిందితుల్లో 29 మందిని ఎప్పుడూ అరెస్ట్ చేయలేదని, ఎందుకు చైతన్యను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు. మరో నిందితుడు లక్ష్మీ నారాయణ్ బన్సాల్ ఇచ్చిన వాంగ్మూలంలోనే చైతన్య పేరు వచ్చిందని రిజ్వీ తెలిపారు.

# ఆగివున్న డిసిఎంను ఢీకొన్న బైక్

## భర్త మృతి..భార్యకు గాయాలు

**జోగులాంబగద్వాల, సెప్టెంబర్25:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న డిసిఎంను బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై వెళతున్న భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. మస్తాన్ అనే వ్యక్తి భార్యతో హైదరాబాద్ నుంచి కడపకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మస్తాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి నిద్రమత్తు కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు



మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌పోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు



తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించక పోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించక పోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ. 7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

# ఏ సర్టిఫికెట్ సినిమాకు

## పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి

## పలువురు నెటిజన్ల విమర్శలు

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలాఅనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.




# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ. 30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# ఓజీ షోలో విషాదం

## స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వడ చెన్నై ఫస్ట్ పార్టులో అండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com